బీఆర్ఎస్‌లోకి చేరికలు..

సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న ముషీరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్

కవాడిగూడ, నవంబర్ 22: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్ అన్నారు. ఈ మేరకు బుధవారం కవాడిగూడ డివిజన్‌లోని చిత్రాలనగర్‌లో కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎన్‌డీ సాయికృష్ణ, కవాడిగూడ ఎన్నికల ఇన్‌చార్జి ముదిగొండ మురళి, వడ్లూరి రామ్‌ఖాన ఆధ్వర్యంలో ఇతర పార్టీలకు చెందిన సనపల్లి అరవింద్, సనపల్లి ఉపేందర్, వడ్లూరి కిరణ్, మాను గౌరవ్, రాఘవేంద్ర మొలుగు, నవీన్, కిరణ్ కుమార్, ఎం. నవీన్‌తో పాటు దాదాపు రెండు వందల మంది మహిళలు, పురుషులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ముఠా గోపాల్ వారగులాబీ కాండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఠా గోపాల్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలోనే ముషీరాబాద్ నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారు. అభివృద్ధి, సంక్షేయ పథకాలకు ఆకర్షితులై గులాబీ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ముషీరాబాద్ ఎమ్మెల్యేగా రెండవ సారి అత్యధిక మెజారిటీతో గెలిపించినట్లైతే ముషీరాబాద్ నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో విజయ్, మోహన్‌రెడ్డి, వెంకటేశ్, రమేశ్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేక్రో శ్రీను, రాములు, రాజేశ్, శివ, రమణ, మహేశ్, నాగరాజ్, జి. శ్రీనివాస్‌యాదవ్ పార్టీలో చేరారు.

బీఆర్ఎస్ మెజార్టీ సాధించే దిశగా పని చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్

చిక్కడపల్లి, నవంబర్ 22 : బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా చేసిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలనుప్రతి నాయకుడు విస్తృతంగా ప్రచారం చేయాలని ముఠా గోపాల్ అన్నారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో ఏర్పాటు చేసిన ముషీరాబాద్ నియోజకవర్గ కేంద్ర కార్యాలయాన్ని బుధవారం సాయంత్రం ముఠా గోపాల్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు.. బీఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తీసుకొచ్చిన మ్యానిఫెస్టోను ప్రతి ఇంటికీ చేర్చాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేశామని చెప్పారు. ఒక్క అసరా పెన్షన్ లబ్ధిదారులే 43వేలకు పైగా ఉన్నారని చెప్పారు. సీఎం రిలీఫ్ పండ్ కూడా వేలాది మందికి అందించామని అన్నారు.ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తారని పూర్తినమ్మకం ఉందని ధీమా వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో ముఠా జయసింహ, నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, ఆర్.వివేక్, సుధాకర్ గుప్తా, రాకేశ్, శ్యాంయాదవ్, శ్రీనివాస్ గుప్తా, వై. శ్రీనివాస్, పరశురాం, గడ్డమీది శ్రీనివాస్, పాశం రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ..

గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మెస్ శ్రీనివాస్ రావు జన్మదినం సందర్భంగా బుధవారం కవాడిగూడ డివిజన్ బండమైసమ్మ అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జంగా శ్రీనివాస్, ఏసురత్నం, రవి, టింకు, శ్రావణ్, ప్రసాద్ పాల్గొన్నారు. – కవాడిగూడ, నవంబర్ 22

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

- బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్

రాంనగర్ అడిక్‌మెట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్

ముషీరాబాద్, నవంబర్ 22: ముషీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్న తనకు మరోమారు అవకాశం ఇస్తే బస్తీలు, కాలనీల్లో అభివృద్ధి మరింత వేగంగా ముందుకు సాగుతుందన్నారు. బుధవారం అడిక్‌మెట్ డివిజన్‌లోని పలు బస్తీల్లో పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నేరుగా ఓటర్లను కలిసి ముఠా గోపాల్ మీ బస్తీల్లో రోడ్డు వేసింది, నిరంతరం కరెంటు, మంచినీరు సరఫరా చేస్తున్నది ఎవరో గమనించి ఓట్లు వేయాలని కోరారు. దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకొని సమస్యలను పరిష్కరించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, అభివృద్ధిని కొనసాగించడానికి బీఆర్ఎస్ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గానికి ఎన్నికలప్పుడు వచ్చేపోయే నేతలు చెప్పే మాయమాటలు నమ్మవద్దని, పని చేసేటోళ్లకు ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముఠా జయసింహ, బి.శ్రీనివాస్‌రెడ్డి, కె.సురేందర్, రవియాదవ్, శ్యామ్‌సుందర్, నేత శ్రీనివాస్ ఇంద్రసేనారెడ్డి, చంద్రశేఖర్, మహ్మద్ ఖదీర్, రాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చేపల మార్కెట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ముఠా జయసింహ

చేపల మార్కెట్ ప్రాంతాల్లో బీఆర్ఎస్ నేత ముఠా జయసింహ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్య పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్ఎస్‌కు అశకాశం ఇస్తే కాలనీల్లో అభివృద్ధి వేగంగా ముందుకు సాగుతుందన్నారు. నర్సింగ్ ప్రసాద్, టీ.సోమసుందర్, ఆకుల అరుణ్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, ఎయిర్‌టెల్ రాజు, లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

టూ వీలర్ మెకానిక్‌లను ఆదుకుంటా..

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్

కవాడిగూడ, నవంబర్ 22: వాహనాలను రిపేరు చేస్తూ జీవనోపాధి పొందుతున్న టూ వీలర్ మెకానిక్‌లను ఆదుకునేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్ హామీ ఇచ్చారు. ఈ మేరకు బుధవారం ముషీరాబాద్‌లోని మహ్మదీయ ఫంక్షన్ హాల్‌లో హెఎంఆర్ ముషీరాబాద్ నియోజక వర్గం టూ వీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ముఠా గోపాల్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ కట్టుబడి పనిచేస్తున్నదని అన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలను అర్హులైన వారికి అందజేస్తామన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు, హెల్త్ కార్డులు, దళిత, బీసీ, మైనారిటీ బంధు పథకాలు అందేలా అంకితభావంతో కృషి చేస్తామని అన్నారు. అవసరమైతే సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి మెకానిక్‌లకు న్యాయం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ, అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ కుమార్, ఉపాధ్యక్షుడు జగన్‌గౌడ్, ప్రచార కార్యదర్శి బల్ల ప్రశాంత్, ధర్మేందర్ యాదవ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ స్కీములు చూసి మోసపోకండి



గాంధీనగర్‌లో ప్రచారం చేస్తున్న సంగిశెట్టి జగదీశ్, రాకేశ్. ముఠా పద్మ తదితరులు

చిక్కడపల్లి, నవంబర్ 22 : ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ తీసుకొచ్చిన స్కీంలు చూసి మోసపోవద్దని, బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సంగిశెట్టి జగదీశ్ అన్నారు. గాంధీనగర్ డివిజన్‌లోని ఎస్సార్టీ క్వార్టర్స్, నల్ల పోచమ్మ దేవస్థానం తదితర బస్తీ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు, రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని ఆయన పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సంపదను సృష్టించి ప్రజలకు సంక్షేమ పథకాలు, వారి అభివృద్ధికి అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నారని చెప్పారు. కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే ప్రసక్తి లేదని వివరించారు. ముషీరాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ గెలుపు ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ, ముఠా నరేశ్, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, గడ్డమీది శ్రీనివాస్, శ్రీకాంత్, సత్యనారాయణ, పాశం రవి, బత్తుల కిరణ్, దినేశ్, అశోక్, దేవయ్య, హన్మంతు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాగ్‌లింగంపల్లిలో .. బాగ్‌లింగంపల్లిలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. బుధవారం డివిజన్‌లో అధ్యక్షుడు రావులపాటి మోజస్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. బాగ్‌లింగంపల్లిలోని పాలమూరు తదితర బస్తీలలో ప్రచారం చేశారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి మన్నె దామోదర్‌రెడ్డి, బబ్లు, ప్రవీణ్, జనార్దన్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL FAMILY COURT JUDGE INTEGRATED FAMILY COURT COMPLEX KALPATARU BUILDING AT : HYDERABAD

O.P.No. 302 OF 2023

BETWEEN:
Kotkondi Mahender, S/o.K.Anand, R/o.H.No.18-6-38,Near Gandhi Statue, Gowlipura,Hyderabad. ...Petitioner

AND

T.Krishna Jyothi ..Respondent

To,
T.Krishna Jyothi, D/o. T.RamaKrishna Age:32 Years, Occ:Pvt Employee, R/o.H.No.3-6-673,St. No.10, Near Oxford School, Himayath Nagar, Hyderabad. ...Respondent

Please take notice that the above named petitioner has filed the above said petition for Divorce U/s. 13 (1) (ia) and (ib); of Hindu Marriage act. The said O.P is posted to on 08-12-2023 at 10.30 A.M for the purpose of your appearance in the matter. Hence you are hereby requested to appear in person, before the above said court, otherwise the matter will be decided in your absence.

// BY ORDER OF THE COURT //

Sd/- G.Ravi, Advocate
O/o:H.No.21-6-59/1,Mehandi Galli, Ghansibazar, Hyderabad.

IN THE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE, R.R.DIST COURTS AT L.B.NAGAR,

I.A No. 280 OF 2022
IN
O.S. NO. 1892 OF 2008

BETWEEN:
SYNDICATE BANK, A Nationalized Bank, Constituted and Functioning under the Provisions of the (Banking companies Acquisition and Transfer of undertakings) Act of 70, having its Head Office at Manipal, Karnataka State, branches at various places, one of its at **JSN** Colony Branch, St.No.8, Habsiguda, R.R.Dist rep. by Chief Manager, and GPA Holder **Sri S. Hanumantha Rao**, S/o Sri. S. Koti Reddy, aged 52 years.
...PETITIONER/PLAINTIFF

AND

J. PREM RAJ
S/o J. Rathnam, Aged about 52 years, Occ: Physiotherapist, R/o Flat No.102, 1st Floor, Koratla Bhavan-II, Road No.14, Himayathnagar, Hyderabad-29
AND ALSO AT
Physiotherapist, Office of District Leprosy Office, Behind Osmania General Hospital, Afzalgunj, Hyderabad-12
...RESPONDENT No.2/DEFENDANT No.2

Whereas Petitioner/plaintiff has filed above I.A No. 280/2022 for restoration of suit U/o O 9 R 9 of C.P.C. You are hereby summoned to appear in this court in person or by pleader on the 20-12-2023 at 10.30 AM to answer the same, failing which the petition will be disposed of on merits.

(By order of the Court)
Sd/- Y.BALAKRISHNA RAO
A.V.NARAYANA RAO, ADVOCATES
Flat No.302, Tapani Ratna Towers, H.No.1-1-648/3/1, Gandhinagar, Hyd-80.
Mobile: 98484 25623
COUNSEL FOR PETITIONER/PLAINTIFF